జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం16,జనవరి,2025

# ఎస్టిపిపి ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి



జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 8: యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నగారికి సింగరేణి సంస్థ ద్వారా మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని చెన్నూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ కోరారు.

అతి త్వరలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు.సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల కొరకు సింగరేణి సంస్థ ద్వారా ఎస్ టి పి పి లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు.చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సింగరేణి ఓసిలు మరియు ఎస్ టి పి పి ద్వారా వెలువడే దుమ్ము ధూళి కారణంగా సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలు శ్వాసకోస, హృద్రోగ సమస్యలు మరియు అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారు. దయచేసి సింగరేణి ద్వారా కనీసం మూడు నెలలకు ఒకసారి మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి అన్ని రకాల జబ్బులకు ట్రీట్మెంట్ చేసే విధంగా సింగరేణి సంస్థకి ఆదేశాలు జారీ చేయాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ని కోరారు. అతి త్వరలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు ప్రజల క్షేమమే ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వైస్ ప్రెసిడెంట్లు ఆవిడపు రవితేజ,మాయ తిరుపతి యాదవ్, రవి కిరణ్ యాదవ్, శిశిందర్ యాదవ్, మీసాల అశోక్, ప్యాగ చందు, రాయబారపు కిరణ్, తిరుమల్ రెడ్డి, జావిద్ ఖాన్, బాణేష్, శశి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కాసిపేట సతీష్ కుమార్ , కుర్మ సురేందర్, దాసరి సంపత్, శ్రీశైలం, అనిల్, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.